నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లావ్యాప్తంగా నేడు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ కానున్నట్లు కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వెల్లడించారు. పేదల సేవలో భాగంగా జిల్లాలోని 1,40,672 మందికి రూ.60,10,27,500/-లు నిధులను ఎన్. టి.ఆర్. భరోసా పింఛన్లు కింద పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఇందులో కొత్తగా మంజూరుకాబడిన 1,634 మంది వితంతువు పింఛన్లు ఉన్నట్లు చెప్పారు. కొత్తగా మంజూరైన పింఛన్లలో పార్వతీపురం నియోజకవర్గంలో 427, కురుపాంలో 458, సాలూరులో 302, పాలకొండలో 447 ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఒకటవ తేదీ ఉదయం 6.00గం.లకు పింఛన్ల పంపిణీ ప్రారంభం అవుతుందని తెలిపారు. మొదటి రోజునే శత శాతం పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు కింద వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, కళాకారులకు తదితర అన్ని రంగాలకు చెందిన వారికి కనీస పింఛను నాలుగు వేల రూపాయలు కాగా గరిష్టంగా పదిహేను వేల రూపాయల వరకు అందించడం జరుగుతుం దన్నారు. మండలాల వారీగా పింఛన్ల వివరాలు పరిశీలిస్తేకురుపాం మండలంలో 6,789 పింఛన్లకు గాను రూ.28.57 లక్షలు, పాలకొండలో 7,249 (రూ.30.27 లక్షలు), మక్కువ 8,329 (రూ.36.68 లక్షలు), సీతానగరం 11,135 (రూ.47.31లక్షలు), పార్వతీపురం (అర్బన్) 5,417 (రూ.23.98 లక్షలు), పార్వతీపురం 10,763 (రూ.46.14 లక్షలు), సీతంపేట 7,961 (రూ.32.93 లక్షలు), భామిని 6,892 (రూ.29.80 లక్షలు), జియ్యమ్మ వలన 8,828 (రూ.38.02 లక్షలు), గుమ్మలక్ష్మీపురం 6,549 (రూ.27.09 లక్షలు), సాలూరు 8,240 (రూ.35.14 లక్షలు), బలిజిపేట 10,676 (రూ.45.93 లక్షలు), గరుగుబిల్లి 8,090 (రూ.34.07 లక్షలు), పాలకొండ (అర్బన్) 3,371 (రూ.14.56 లక్షలు), పాచిపెంట 6,699 (రూ.28.54 లక్షలు), వీరఘట్టం 9,707 (రూ.41.63 లక్షలు), సాలూరు (అర్బన్) 5,680 (రూ.24.62 లక్షలు), కొమరాడ 8,297 (రూ.35.66 లక్షలు) పంపిణీ కానుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించి నివేదికను అందజేయాలని తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ లో జిల్లా ముందంజలో ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సేవలు అభినందనీయం...

విశాలాంధ్ర-కురుపాం: ఉపాధ్యాయ రంగంలో ఉత్తమ సేవలు గుర్తింపు ఇస్తాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు అన్నారు. గురువారం పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయుని పదవీ విరమణ ఘనంగా నిర్వహించారు. ఎంటిఎస్ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి విద్యార్థుల మన్ననలు పొందిన చింత సత్యనారాయణ అభినందనీయడని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అభినందించారు. ఈ సందర్భంగా కురుపాం జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎంటిఎస్ ఉపాధ్యాయులు చింత సత్యనారాయణకి సన్మానం చేసారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలి

మెప్మా జిల్లాకార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో నూతన హంగులతో సుందరీకరించిన మెప్మా జిల్లాకార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ప్రారంభించారు. సుందరంగా తీర్చి దిద్దిన మెప్మా కార్యాలయంలో రిబ్బను కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే అధికారులు సిబ్బందితో మాట్లాడి సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసు కున్నారు. పట్టణ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో మెప్మా ఆర్పీలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆర్పీలకు సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్పీలు కూడా ప్రభుత్వంలో భాగస్వాము లేనని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆర్పీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ కు సత్కారం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన యెల్లు మహంతి రామకృష్ణ పాత్రో దంపతులకు గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పి వెంకటేశ్వరరావు ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బికే మూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్గా 35 సంవత్సరాల పాటు పనిచేసి ప్రయాణికులకు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చిన ఘనత పాత్రో కు దక్కుతుందన్నారు ప్రయాణికులతో స్నేహపూర్వకంగా ఉంటూ అందరి ఆదర అభిమానాలతో పాటు డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కు వెన్నుదన్నుగా ఉండేవారని కొనియాడారు నేటి వరకు కూడా డ్రైవర్గా 1991లో విధులలో చేరి రిటైర్మెంట్ వరకు డ్యూటీలో ఒక్క రిమార్క్ కూడా లేకుండా పనిచేసే ఉద్యోగులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారని అన్నారు,ఈ సత్కార కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి రమేష్ ఏఎంఎఫ్ జగన్నాథం ఈ యు నాయకులు ఎం సూర్యనారాయణ ఎస్ నాగరాజు ఎం.వి సాగర్ ఎల్ దామోదర నాయుడు బి వెంకటరమణ గార విజయబాబు,ఐ ఉమామహేశ్వరరావు,రమణ, మురళి, సురేష్, ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్పర్సన్ తీరు బాధాకరం

ఎమ్మెల్యే విజయ్చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఆ పదవికి కళంకం తెచ్చారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ తీరు దారుణంగా ఉందని మండిపడ్డారు. సమావేశానికి అధ్యక్షత వహించి అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాల్సిన చైర్ పర్సన్ సభ నుండి వాకౌట్ చేయడం విచారకరమన్నారు. తన కుటుంబ సభ్యులకు నైట్ షెల్టర్ కావాలని, స్వయంగా ఆదేశాలు జారీ చేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారని ఇది సభా నియమాలకు వ్యతిరేకమని విమర్శించారు. గతంలోనూ పలుమార్లు ఇలాగే సభ నుండి వాకౌట్ చేసి ప్రజల చిత్కారాలు అనుభవించారని, అయినా మార్పు రాలేదని దుయ్యబట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు 154 సీట్ల నుండి కేవలం 11 సీట్లకే పరిమితం చేసిన వారిలో పరివర్తన రాలేదని మండిపడ్డారు. ప్రజలు అసహ్యాహించుకుంటున్నా వారిలో ఇసుమంతైనా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి కనీసం సీట్లు కూడా రావని జోష్యం చెప్పారు. ఇలాంటి చైర్పర్సన్ ఉండటం పార్వతీపురం ప్రజల దౌర్భాగ్యం అని ఆవేదన వెలిబుచ్చారు.ఇకనైనా ప్రవర్తనను మార్చుకుని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చైర్పర్సన్ కు సూచించారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చైర్పర్సన్ కు ఎంతో గౌరవం ఇచ్చానని, సభ నిర్వహణ బాధ్యతలు ఆమెకే అప్పచెప్పి తాను ఒక సభ్యుడుగా పక్కనే కూర్చున్నానని గుర్తు చేశారు. అయినా అహంకార ధోరణితో చైర్ పర్సన్ వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని, పార్వతీపురం ప్రజలను అగౌరపరిచారని ఎమ్మెల్యే ఆక్షేపించారు.

ఏకలవ్య టిజిటి భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం ఏకలవ్య పాఠశాల లో ఖాళీ గా ఉన్న టిజిటి తెలుగు పోస్ట్ భర్తీ కి దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ ప్రకటన విడుదల చేసారు. బిఎ బిఈడి పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కొసలు తుంచి వరుసలలో వరి నాట్లు వేసుకోవాలి

విశాలాంధ్ర-పాచిపెంట: వరి నాట్లు వేసే ముందు కొసలు తుంచి నాటడం వలన ఆకు చివర పసుపు రంగు కాండం తొలుచు పురుగును నివారించుకోవచ్చని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మూల వలస గ్రామంలో ఆ(శ పర్యవేక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో వరుసలలో వరి నాట్లపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పసుపు రంగు కాండం తొలుచు పురుగు వరి ఆకుల చివర గుడ్లను పెడుతుందని నాట్లు వేసే ముందు చివర్లను తుంచి నాటుకుంటే ఈ పురుగులు సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా వరుసలలో వరి నాటుకోవడం వలన వరుసల మధ్య గాలి వెలుతురు బాగా సోకుతుందని దీనివలన చీడపీడల ఉధృతి బాగా తగ్గుతుందని అన్నారు .సస్యరక్షణ చర్యలు సులువుగా చేపట్టవచ్చని తెలిపారు. గట్లపై కూరగాయలు కంది విత్తనాలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గిరిజనులు సాధారణంగా తినడం కోసమే వరి పండిస్తారు కాబట్టి ఎలాంటి ఎరువులు మరియు పురుగుమందులు వాడకుండా పండించుకోవాలని అవసరమైతే ప్రకృతి వ్యవసాయం విధానాల కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు చక్రవర్తిని సంప్రదించాలని తెలిపారు.

కమిషనర్ ను తక్షణమే బదిలీ చేయించండి..

ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ ఉద్యోగులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ వెంకటేశ్వర్లను తక్షణమే బదిలీచేయాలని లేనియెడల మేమంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు ఫిర్యాదు చేశారు. గురువారం పాలకవర్గ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేకు మున్సిపల్ ఉద్యోగులు వారి సమస్యలను ఏకరువు పెడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిరూపంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీవ్ర పదజాలంతో దుర్భాషలాడుతున్నారని, సిబ్బందికి రావాల్సిన పెండింగ్ బిల్లులపై సంత కాలు చేసేందుకు పైకం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. సిబ్బంది కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే అవసరం నిమిత్తం రెండు రోజులకు మించి సెలవు ఇవ్వకుండా మనోవేదనకు గురి చేయిస్తున్నారన్నారు. ప్రజల నుంచి వివిధ విభాగాలకు వచ్చిన దరఖాస్తులను విభాగ అధికారులకు సంబంధిత గుమస్తాలకు సంబంధం లేకుండా నేరుగా కమిషనర్ పనికోసం వచ్చిన ప్రజలను ఇంటికి పిలిపించుకొని వారితో లావాదేవీలు మాట్లాడుకొని నిబంధనలకు విరుద్ధంగా ఫైళ్లపై సంతకాలు చేయమని సెక్షన్ అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. కార్యాలయం లో ఏ భాగంలో పని జరగాలన్న ప్రతి పనికి ఒక రేటు నిర్ణయిస్తున్నారని సదరు మొత్తం ఇవ్వనిదే పని అవ్వదనీ, ఎందుకని ప్రశ్నిస్తే నేను కూడా ఉన్నతాధికారులకు, శాసనసభ్యులకు ప్రతినెల కొంత మొత్తం ముట్ట చెప్పా లని నేను ఇక్కడికి రావడానికి కూడా స్థానిక శాసనసభ్యులు, మరి కొంతమంది ఉన్నతాధికారులకు లక్షల్లో చెల్లించి వచ్చానని ఆ డబ్బు ఎవరిస్తారని ఎదురు ప్రశ్న వేశారని ఎమ్మెల్యేకు వివరించారు. కమిషనర్ తీరుపై విసుగుచెందిన కొంతమంది అధికారులు కార్యాలయం నుంచి బలవంతంగా బదిలీ చేయించుకుని వెళ్లిపోయారని కొంతమందికి బదిలీలకు అవకాశం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఈయన వ్యవహార శైలి నచ్చక సెలవు పై వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని శాసనసభ్యులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లను తక్షణమే బదిలీ చేసి విముక్తి కలిగించాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్, రెవెన్యూ, ప్రణాళిక, పారిశుధ్య, పరిపాలన విభాగ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరం బారినపడ్డ గిరిజన విద్యార్థులు

25 మంది విద్యార్థులు మంచాన.....

డోకిశీల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు క్షీణిస్తున్న ఆరోగ్యం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహ విద్యార్థులు అనారోగ్య పాలయ్యారు. డోకి శీల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జ్వరాలు, తలనొప్పి, వాంతులతో సుమారు 25 మంది విద్యార్థులు ఒక్కసారిగా తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో సమీపంలో గల పీహెచ్సీ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యురాలు ఐశ్వర్య వైద్య పరీక్షలు నిర్వహించి పలువురు విద్యార్థుల నుంచి రక్తనమోనాలు సేకరించారు. గురువారం ఒక్కసారిగా విద్యార్థులు అస్వస్థతకు గురై తీవ్ర జ్వరం, తలనొప్పితో బాధపడుతూ మంచాలకి పరిమితమయ్యారు. పాఠశాలలో కేటాయించిన సిక్ రూమ్ మంచాలన్ని అనారోగ్యంతో బాధ పడుతున్న గిరిజన విద్యార్థులతో నిండిపోయి ఉన్నాయి. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థుల వద్ద ఇటువంటి ప్రత్యామ్నాయ సహాయకులు గాని పర్యవేక్షణ అధికారులు గానీ, ఏర్పాట్లు గాని కనిపించకపోవడం విచారకరం. ఎవరికి వారే మంచాల మీద పడి మూలుగుతున్నారు, తప్ప బాధ్యతగా ఏ ఒక్కరు కూడా పాఠశాలకు సంబంధించి చూడడం లేదని పలువురు విద్యార్థులు అంటున్నారు. ఇందులో ప్రధానంగా మువ్వల సంజు బిత్తర టోంకి గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థి గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా, బోయిన అనిల్ పదో తరగతి విద్యార్థి సాలూరు మండలం రాయవలస గ్రామానికి చెందిన మరో విద్యార్థి పొగరాపు అనిల్ కూడా అనారోగ్యంతో మంచానున్నారు. వీరితో పాటు మరికొందరు కూడా జ్వర లక్షణాలతో గత కొద్ది రోజులుగా బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం తరలించాలని విద్యార్థి సంఘాలు సూచిస్తున్నాయి.

పువ్వులా రాలిపోతున్న పసిమొగ్గలు

వెలుగులోకి వచ్చినవి కొన్నైతే.. రానివి ఎన్నో..? తల్లిదండ్రుల శోకం ఎవరికి శాపం?

విశాలాంధ్ర-పాడేరు: పాడేరు-అరకు రెండు నియోజక వర్గాలలో బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు, వృద్ధులకు, గిరిజనులకు అందాల్సిన వైద్య సేవలు అటకెక్కింది. అరకొర మందుల నిల్వలతో అరకొర వైద్యసేవలు అందించి వైద్యులు చేతులు దులుపుకొనే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్య సేవలు అటకెక్కడంతో సైరన వైద్యం అందక చిన్నారులు మృత్యువాత పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... జిల్లా వ్యాప్తంగా 22 మండలాలు ఉన్నపటికీ ప్రతి ఏటా పాడేరు, అరకు రెండు నియోజక వర్గాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గిరిజనులు ఇలా ఎవరో ఒకరు మృత్యువాత పడుతూనే వున్నారు. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ మాత్రం మీనమేషా లెక్కిస్తూ వస్తుందె తప్ప... మూలాలు కనుగొనే పరిస్థితి లేదు. దీంతో అభం శుభం తెలియని పసి మొగ్గలు ప్రాణాలు కోల్పోతున్నారు.

చిన్నారుల మరణాలకు కారకులెవ్వరు...?

వెలుగులోకి వచ్చినవి కొనైతే.. రానివి ఎన్నెన్నో...? గత కొన్ని రోజులపాటు చూస్తే పాడేరు మండలం (లగిసిపల్లి పంచాయతీ మాటుగరువు), గుత్తులపుట్ పంచాయతీ (వంతలగుమ్మి), జి.మాడుగుల మండలం (పెద్దలోచలి,జోలంపుట్), హుకుంపేట మండలం (కొంతెలి కోలని , ములియపుట్), పెదబయలు మండలం (పోయిపల్లి పంచాయతీ గల్లెలవుట్టు) పరిధిలో చిన్నారులు మృత్యువాతపడ్డారు. ఇలా చెప్పుకొంటూ పోతే అనేకం. జిల్లా కలెక్టర్ వారు రివ్యూ చేస్తున్నారనే భయంలో చిన్నారుల మరణాలకు సంబంధించి ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి లు, అంగన్వాడీ లు, డాక్టర్లు అందరు కలిసి రికార్డులు తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలు ఇక్కడ బలంగా వినిపిస్తునాన్నయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షణ లేకపోవడం, మందులకొరత ఉండడం, సీజన్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన లేకపోవడం ఒక ఎత్తయితే వారికి సరైన అవగాహన కల్పించకాపోవడం ముఖ్య కారణంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులు సరైనా సమయానికి వైద్య సేవలు అందకపోవడంతో చిన్నారులు మృత్యువాత పడుతూనే ఉన్నారు. మరణాలు సంభవిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని కలెక్టర్ పదే పదే చెబుతున్నారే తప్ప కాని ఎక్కడ కారకులపై తగిన చర్యలు తీసుకొన్న దాఖలాలు కనిపించలేదు. అందుకే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరిస్తూరన్నది ఇక్కడ వినిపిస్తున్న బలమైన వాదన. వీళ్ళ మూలంగా అమాయకుల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా చిన్నారుల మరణాలకు సమగ్రమైన విచారణ చేపట్టి సంబంధిత వైద్యాదికారులు, సిబ్బంది పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలు గిరిజన సంఘాల నేతలు కలెక్టర్ను కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధితులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి.

ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు అమలుచేస్తారా?.

అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: ప్రజల ఆస్తులను అమ్మి పథకాలు అమలు చేస్తారా అని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రశ్నించారు. మండలంలోని కించుమండ పంచాయతీ కోసంగుడ గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూర్ పోస్టర్ ఆవిష్కరించి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపద సృష్టించి పథకాలు ఇస్తామని ఎన్నికల్లో హామీలిచ్చి ఇప్పుడు ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు ఇస్తారా! మీరు సృష్టించిన సంపద ఎక్కడ అని కూటమి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని చెప్పారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ, ఎంపీపీ ఈశ్వరి, మండల అధ్యక్షుడు పరశురాం, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, పోతంగి సర్పంచ్ వెంకట్రావు, వై సర్పంచ్ జగ్గు నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి, మండల కార్యదర్శి శంకర్, మండల వైసిపి నాయకులు చిరంజీవి, విజయదశమి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేర్లమామిడి గ్రామంలో మెగా పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-జి.మాడుగుల: హెచ్ ఆర్ ఐడిఏవై ప్రాజెక్ట్ సిఎస్ఏ, సహకార సంస్థ, గిరి సిరి ఎఫ్పిసి ఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ కమలనాద్ ఆధ్వర్యంలో (సుస్థిర వ్యవసాయ కేంద్రం) సంస్థ వారు. జి మాడుగుల మండలం వంజరి పంచాయితీ. వేర్లమామిడి గ్రామంలో మెగా పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా డా. ప్రియదర్శిని (వెటర్నరీ ఆఫీసర్) పాల్గొని మాట్లాడుతూ ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ రైతులకు మేకలు, కోళ్లు వంటి లైవ్స్టాక్ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగిదని, వాటి ఉత్పాదకత పెంచడంపై వివరించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మేకలు, కోళ్లకు డీవార్మింగ్ (కీటకాలు తొలగింపు)కొత్త జంతువులకు 3-7 రోజుల క్వారంటైన్ సూచనలు, వ్యాక్సినేషన్, ఆరోగ్య పరిశీలనలు,ఫీడ్ సప్లిమెంట్లు, టానిక్స్, టెట్రాసైక్లిన్, యాంటీబయోటిక్స్ వాడే విధానంపై వివరించడటం జరిగిందన్నారు.స్ప్రే మెథడ్స్ (బాహ్య పరాన్నజీవుల నివారణకు) రైతులకు ప్రాక్టికల్ డెమోలు ఇచ్చారు. మేకల పెంపకం, కోళ్ల నిర్వహణ వ్యాధుల నివారణ చిట్కాలుపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతుల్లో పశు పాలన, సరైన ఆహారం, నివాస స్థల నిర్వహణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ శిబిరం గ్రామాల్లో స్థిర జీవనోపాధిని ప్రోత్సహించే కార్యాచరణలో ఒక భగమన్నారు. ఈ కార్యక్రమంలో వి రమేష్. శివ నారాయణ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ పంటలతో ఆరోగ్యానికి మంచిది

విశాలాంధ్ర-జికె వీధి : గూడెం కొత్త వీధి మండలం పరిధిలో ఎం టీ వెంకట్ రావు ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయ విదానంతో రైతులు పండించిన పంటలకు ఏపీసీఎన్ఎఫ్ మండల సిబ్బంది, సచివాలయం స్టాఫ్,వెలుగు వి ఒఏ లు,రైతులకు స్టాల్ పెట్టి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మంచిదని అవగాహన కల్పించడం జరిగింది. ఇక పైనుంచి ప్రతి వారం స్టాల్ నిర్వహించటం జరుగుతుందని రైతులు తెచ్చిన పళ్ళు ,కూరగాయలు,విక్రయించడం జరుగుతుందని ఎం టీ వెంకట్రావు తెలిపారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జడ్పిటిసి గంగరాజు

విశాలాంధ్ర-అనంతగిరి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జడ్పీటీసీ దీసరి గంగరాజు గురువారం పరిశీలించారు. అనంతగిరి ఎంపిపి పాఠశాలలో 1 నుండి 5 వ తరగతి వరకు 161 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారన్నారు. అలాగే ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇంకొక ఉపాధ్యాయులు భర్తీ చేయవలసి ఉంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కుమారి ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించారు. వారి పాఠ్య పుస్తకాలను తెలుగు ఇంగ్లీష్ సబ్జెక్టులలో చదివించి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్ని హెచ్ఎం, ఉపాధ్యాయులకు సూచించారు. మార్పు అనేది విద్యా తోనే ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాంగి.అర్జున్, వైస్ సర్పంచ్ ఉపాధ్యాయులు శ్రీరాములు, అప్పారావు, పార్వతి, భాష వాలింటరి ప్రధాని నీల తదితరులు పాల్గొన్నారు.

ఇంధన శకట తనిఖీదారుల ప్రత్యేక తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా గురువారం జిల్లా రవాణా శాఖాధికారి టి. దుర్గాప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సహాయ ఇంధన శకట తనిఖీదారులు (ఎఎంవిఐ) బి. కాసీరాం నాయక్, పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గా, ఆర్టీసీ సిబ్బంది, రవాణా శాఖ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ తో సంయుక్తంగా పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం దగ్గరలో ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి అధిక ప్రయాణికులతో ప్రయాణించిన ఆటోరిక్షాలు రహదారి భద్రతా నియమాలు అతిక్రమించిన 11 వాహనాలపై కేసులు పెట్టి 3 వాహనాలను (2 ఆటోరిక్షాలు మరియు 1 లైట్ గూడ్స్ వెహికల్) సీజ్ చేశారు. సుమారు 30 వేల రూపాయలు అపరాధ రుసుం విధించారు. స్కూల్ పిల్లలను తీసుకు వెళ్ళే బస్సులు మరియు ఆటో డ్రైవర్లు అధిక పిల్లలను వాహనంలో ఎక్కించరాదని, అధిక స్పీడ్ తో పోరాదని, మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మొదలైన వాటిపై ఇంధన శకట తనిఖీధారుతో అవగాహన కల్పించారు.

సిపిఐ 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ గడపగడపకు ముమ్మర ప్రచారం



విశాలాంధ్ర-చింతూరు: ఈనెల 8, 9 తేదీల్లో రంప చోడవరంలో జరిగే సిపిఐ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని చింతూరులో గడపగడపకు ముమ్మర ప్రచారం గురువారం సిపిఐ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా చింతూరు డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సమ సమాజ స్థాపన కోసం ప్రజలకు అండదండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ముందుండి అనేక పోరాటాలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతమైన అప్పటి ఉమ్మడి విశాఖ జిల్లా ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుకోవడానికి అనేక ఉద్యమాలు నిర్వహించిందని, చింతపల్లి నియోజకవర్గం నుండి కామ్రేడ్ గొట్టేటి దేముడు రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శాసనసభకు ఎన్నికై గిరిజన సమస్యలపై గళమెత్తారని అన్నారు. జీవో3 రద్దు తో నిరుద్యోగులు రోడ్డున పడ్డారని వలస కూలీలుగా మారారని, గూడు లేని నిరుపేదలకు గూడు కల్పిం చడంలో విఫలం అయిందని ఇలాంటి ప్రభుత్వాలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానిలో భాగంగానే ఆగస్టు 8 9 తేదీల్లో అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం లో రెండవ జిల్లా మహాసభలను జరుపు కోవాలని నిర్ణయించారన్నారు. ఈ మహాసభకు ఆర్థికంగాను హార్దికంగా కార్యకర్తలు ప్రజలు సహకరించి అత్యధిక సంఖ్యలో మహాసభలకు పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రంలో పేర్కొని, గడపగడపకు ప్రచారం చేశారు. ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, విశాఖపట్నం ఎక్స్ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేవీ ప్రసాద్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి తదితరులు హాజరవుతారని తెలిపారు. గడపగడపకు ప్రచారంలో చింతూరు డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు, సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్, చింతూరు మండల సహాయ కార్యదర్శి తుర్రం మురళి తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం ఏఎస్ఐ పదవి విరమణ

విశాలాంధ్ర- మోతుగూడెం: మోతుగూడెం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన నూకరాజు గురువారం పదవీ విరమణ పొందినారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా, సిఐ గోపాలకృష్ణ మరియు చింతూరు సర్కిల్ ఎస్సైలు, మోతుగూడెం పోలీస్ సిబ్బంది ఈ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ

అల్లూరి సీతారామరాజు జిల్లా విభాగము

షార్ట్ టెండర్ ప్రకటన

Tender notice No: 02/EE/RIC/ASR/2025 - 26 తేదీ: 31.07:2025

అల్లూరి సీతారామరాజు జిల్లా యందు 49.90 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 02 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 06.08.2025 టెండర్ స్వీకరణకు చివరి తేదీ 13.08.2025 మ 3. 30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పని వేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

కార్య నిర్వహక ఇంజనీర్

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 01, ఆగస్టు 2025

మెడికల్ షాపులు, ఆర్ఎంపిల ఆసుపత్రులను వైద్యాధికారి పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మెడికల్ షాపులను ఆర్ఎంపీల ఆస్పత్రులను గురువారం తనిఖీ చేసినట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి.ఉషారాణి తెలిపారు. డాక్టర్,తహసిల్దార్, ఎస్ఐలను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు మొదటి విడతగా మండల కేంద్రంలో మెడికల్ షాప్‌లో మందుల స్టాక్ ను, వాటి బ్యాచ్ నెంబర్లను పరిశీలించా మన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చేస్తున్న వైద్యాన్ని, వారి ఆసువత్రులను పరిశీలించామన్నారు. నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందన్నారు. ఆమెతో పాటు డిప్యూటీ తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, సిహెచ్ఓ రమణ, కానిస్టేబుల్ నరేంద్రలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా పరిశీలన చేశారు.

గుచ్చిమి సహకార సంఘ అధ్యక్షునిగా బూరాడ చిరంజీవి, డైరెక్టర్లుగా సంజీవి నాయుడు, లక్ష్మణరావులు

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ఆశీస్సులతో మండలంలోని గుచ్చిమి సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షునిగా బూరాడ చిరంజీవి, డైరెక్టర్లుగా మరిశర్ల సంజీవినా యుడు, బొమ్మినాయిని లక్ష్మణరావులు గురువారంనాడు ముహర్తానికి బాధ్యతలను చేపట్టారు. గుచ్చిమి సహకార సంఘం కార్యాలయం ఆవరణ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. సహకార సంఘాన్ని బలోపేతంచేస్తామని తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత తమకు ఈబాధ్యతలను అందజేసినందుకు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు, టీడీపీమండలనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుచ్చిమి, తాన్నసీతారాంపురం, జోగంపేట, మరిపి వలస, చిన్నారాయుడిపేట నాయకులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు గుచ్చిమి సహకార సంఘం సిబ్బంది అభినందనలు తెలిపారు.

పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో సాదారణ ప్రసవం ద్వారా 4.2 కేజీల బాలబీముడు తల్లీబిడ్డ క్షేమం

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం జిల్లా ఆసుపత్రి లో గురువారం మెరు గైన వైద్యంతో నార్మల్ డెలివరి ద్వారా 4.2 కేజీల మగబిడ్డని (బాలబీముడు) జన్మనిచ్చేల అరుదైన ఘనత జిల్లా ఆసుపత్రి డాక్టర్ల బృందానికి దక్కింది. పార్వతీపురం మండలం టోంకి గ్రామానికి చెందిన అక్కపోలు లలిత (26) నొప్పులతో జిల్లా ఆసుపత్రిలో చేనింది. వైద్యులు అప్రమత్తమై స్కాన్‌చేసి జిల్లా ఆసుపత్రి సీనియర్ గైనికాలజిస్ట్ డా. వై. నాగ శివజ్యోతి, టీం ఆధ్వర్యంలో ఇతర డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, లేబర్ రూమ్ సిబ్బంది విజయ వంతంగా 4.2 కేజీల మగబిడ్డను నార్మల్ డెలివరి చేయించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. సాధారణ ప్రసవం జరిపినందుకు లలిత కుటుంబీకులు డా. నాగ శివజ్యోతికి, ఆమె వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జ్యుయలర్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యూయలర్స్ షాపును ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ప్రారంభించారు. పట్టణంలో పాటిమీద భారతి కుటుంబీకులు ఏర్పాటుచేసిన బంగారం వెండి నగల షాపును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర షాపులో వస్తువులను పరిశీలించి నాణ్యతగా విక్రయాలు చేసి ప్రజల మన్నన పొందాలని యజమానులకు సూచించారు.

తూరుమామిడిలో సొంత నిధులతో చెరువు గండి పూడ్చుకుంటున్న రైతులు

విశాలాంధ్ర-మక్కువ: గత 29 రోజుల క్రితం మక్కువ మండలం తూరుమామిడిలో పణుకు చెరువు పై పడిన గండెను ఈరోజు గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు గారి ఆధ్వర్యంలో రైతులు సొంత నిధులు వెచ్చించి గండి పూడ్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా గంగు నాయుడు గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని చేస్తున్నామని వైసిపి ఐదేళ్లలో చేసే అభివృద్ధి ఒక్క సంవత్సరంలోనే చూపిస్తున్నామని ఆర్భాటంగా చెప్పుకుంటున్నారు తప్ప వాస్తవ పరిస్థితుల్లో పూర్తిస్థాయిలో ఎక్కడ అభివృద్ధి కానరావడం లేదని అన్నారు దానికి ఉదాహరణ 150 ఎకరాల కు సాగు నీరు అందించే చెరువు కు గండి పడితే 20 రోజులైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించు కాకపోవడమే, గత 20 రోజులుగా ఇరిగేషన్ అధికారులు ను గండి పూడ్చాలని కోరినప్పటికీ పట్టించు కోలేదు అని, మీ గండ్లు మీరే పూడ్చుకోవాలని ఇరిగేషన్ అధికారులు చెప్పారు అని అన్నారు ఈ గండి పూడ్చినప్పుడు మాత్రం ఇరిగేషన్ అధికారులు తమ సిబ్బందిని పంపించి తమ ఖాతాలో వేసుకోవడాని కి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు అలాగే మన్యం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కిందన ఉన్న ఆయికట్టుకు సాగునీరు వెళ్లే పరిస్థితి లేదని ఎక్కడ కాలువలు మరమ్మతులు చేయలేదని గండ్లు పూడ్చలేదని ఫలితంగా నీరు వెళ్లే పరిస్థితి లేదని రైతులు ఎక్కడకక్కడ శ్రమదానాలతో కాలువలు బాగు చేసుకునే పరిస్థితిలో

ఏర్పడ్డాయన్నారు. గత సోమవారం అంకలం డ్యామ్ క్రింద రైతులు పెద్ద ఎత్తున పార్వతీపురం కలెక్టరేట్ కొచ్చి ధర్నా చేశారని అయినా ఇప్పటివరకు వారికి సాగునీరు అందలేదని అలాగే వెంగలరాయసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఈ పనుకు చెరువు గండి కూడా కూటమి ప్రభుత్వం పూడ్చే పరిస్థితి లేదని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పరిధిలో ఇప్పటికే నీరు లేక దమ్ములు సక్రమంగా జరగడం లేదని ప్రతి సంవత్సరం ఈ సమయానికి సుమారు 75% దమ్ములు జరిగేవని ఆగష్టు నెల వచ్చినా కూడా వెంగళరావు సాగర్ ప్రాజెక్టు నీరు విడిచిపెట్టక పోవడంతో రైతులు దమ్ములు పట్టడానికి ఇబ్బందులు పడుతున్నారని వెంగళరావు సాగర్ జంఝావతి ,పెద్దగడ్డ, చిన అంకలాం, కొత్తవలస ,గుమ్మడి గడ్డ డ్యాం లు,రిజర్వాయర్ల పరిధిలో ఎక్కడా కాలువలు మరమ్మట్టు లు చేయలేదని ఈ సంవత్సరం టై లాండ్ కి నీరు వెళ్లే పరిస్థితి లేదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చేసి సాగునీటి ప్రాజెక్టులు కాలువలు, గండిలు, పూడ్చాలని డిమాండ్ చేశారు లేకపోతే రానున్న రోజుల్లో రైతులు సాగు నీరు కోసం పోరాడ వలసి వస్తుంది అని అన్నారు.

కొల్లాపుట్టులో రక్తహీనతపై అవగాహన

రక్తహీనతపై జాగ్రత్తలు అవసరం : జడ్పిటిసి జానకమ్మ

విశాలాంధ-దుంబ్రిగుడ: కొల్లాపూటు గ్రామపంచాయతీ పరిసరాల గ్రామాల గిరిజనులకు గురువారం స్థానిక సర్పంచ్ వి. రామ్మూర్తి అధ్యక్షతన నేచర్ సంస్థ యూనిసెఫ్ భాగస్వామ్యంతో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల జెడ్పిటిసి సభ్యురాలు సిహెచ్. జానకమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు అందించారు. నేచర్ సంస్థ ద్వారా ఇటువంటి వ్యాధులపై పాటల మాటల ద్వారా గిరిజనుల నివాసి ప్రాంతాలకు వెళ్లి అర్థమయ్యే రీతితో వ్యాధిపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయం అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ నేచర్ సంస్థతో 30 ఏళ్లుగా నా అనుబంధం ఉందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క గ్రామాల్లో ఉన్న యువతి యువత సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం సెక్రటరీ గురుమూర్తి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు శరీరానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా చేసే కణాల సంఖ్య తగ్గటం, దీనివల్ల రక్తహీనత లోపించడం, కళ్ళు పసుపు రంగులో మారటం, ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ వ్యాధిపై వచ్చి నలహా సూచనలు అందించిన నేచర్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మహిళ అధ్యక్షురాలు శాంతి, వైసిపి నాయకులు నరేష్, ఉప సర్పంచ్ భీమన్న వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, నేచర్ సంస్థ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, యువతి యువత తదితరులు పాల్గొన్నారు. తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బం దులు, నడిస్తే అలసట, గుండె దడ, మాట్లాడుతూ అకస్మికంగా పడిపోవడం తదితర లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ వ్యాధిపై వచ్చి సలహా సూచనలు అందించిన నేచర్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మహిళ అధ్యక్షురాలు శాంతి, వైసిపి నాయకులు నరేష్, ఉప సర్పంచ్ భీమన్న వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, నేచర్ సంస్థ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, యువతి యువత పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో తలిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్



విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: వృద్ధాప్యంలో తలిదండ్రులను సంరక్షిం చాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందని అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్ అన్నారు. విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తలిదండ్రులు సంపాదించిన ఆస్తులను తీసుకుని వదిలేయడం జీవనాధారం లేకుండా చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. పట్టణ ప్రాంతాలలో జీవనం లేక పిల్లలు పట్టించుకోక పోవడం వలన యాచనచేస్తున్న దృశ్యాలను పట్టణాల్లో చూస్తున్నామని చెప్పారు. సమాజంలో సీనియర్ సిటిజన్లను కాపాడ వలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వృద్ధులైన తలిదండ్రులు కనీస అవసరాలు భోజన వసతి వైద్య సహాయం అందించే బాధ్యత కన్న పిల్లలపైనే ఉందని స్పష్టం చేసారు. సీనియర్ సిటిజన్ల రక్షణపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత మాట్లాడుతూ విద్యా సంస్థల్లో తలిదండ్రులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

సరిహద్దులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

విశాలాంధ్ర-కొమరాడ: మావోయిస్టు వారోత్సవాలు భాగంగా ఒరిస్సా నుండి ఆంధ్ర వచ్చే ప్రతి వాహనానికి తనిఖీలు నిర్వహిస్తామని కొమరడ ఎస్ ఐ కే నీలకంఠం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులు చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆదేశాలు ప్రకారం వాహనాలు తనిఖీ చేస్తామని అలాగే అక్రంగా మద్యం నాటుసారా గంజాయి ఉంటి మత్తు పదార్థాలు ఎవరైనా ఆకారంగా రవాణా చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు .

ఇంటిదగ్గర వంట....స్కూల్లో భోజనాలు...!

పర్యవేక్షణ లోపంగా మధ్యాహ్న భోజన పథకం





విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలో గల అనేక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అస్తవ్యస్తంగా నడుస్తుంది. మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే ఈ విధంగా జరుగుతుందని విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు ఆరోపిస్తున్నారు. డోకిశీల క్లస్టర్ పరిధిలో గల బుచ్చింపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకుండా, బయట ఇంటి వద్ద నిర్వాహకులు తయారు చేసి వాటిని తెచ్చి పిల్లలకు వడ్డిస్తున్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం మొదల నుంచి ఇదే తతంగం జరుగుతున్నట్లు తెలుస్తుంది. మొత్తం ఈ ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులు చదువు తున్నారు. ఈ విద్యార్థులందరూ విద్యను బోధించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రమ్యను నియమించింది. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ మధ్యాహ్న భోజన పథకం పాఠశాల ఆవరణలోనే వంట గదిలో తయారు చేయాల్సి ఉన్నప్పటికీ అవేవీ ఈ పాఠశాలలో జరగడం లేదు. గ్రామానికి చెందిన మజ్జి గౌరీ మహిళా సంఘం సభ్యులు వారి వారి ఇంటి వద్ద విద్యార్థులకు వండి పెట్టాల్సిన అన్నం గుడ్డు సాంబార్ వంటి వాటిని తయారు చేసి సమయానికి స్కూలుకు తెచ్చి పంచి పెడు తున్నట్లు తల్లితండ్రులు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో జరగరాని ప్రమాదం జరిగి, ఆహారం కలుషితం అయితే అందుకు బాధ్యులు ఎవరు అవుతారని తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇదేంటని పాఠశాల ఉపాధ్యాయులకు అడగ్గా వంటగది శిథిలావస్థలో ఉండడంతో తామే ఇంటి వద్ద వంటావార్పు చేసి తేవాలని సూచించినట్లు చెప్పారు. దీనిపై ఎంఈఓ -2 కు వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మధ్యాహ్న భోజన పథకం వండి తెచ్చి పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పెట్టడం విరుద్ధమని, దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. వంటగది శిథిలావస్థకు చేరుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు.

ముడుపులపూజలకు తరలివచ్చిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక శ్రీలక్ష్మి నరసింహ స్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకుపెద్దఎత్తున భక్తజనం తరలివచ్చారు. వివిధ ప్రాంతాలనుండి వేకువజామునుండే భక్తులు భక్తిశ్రద్ధలతో తరలిరాగ ఆలయం కిటకిటలాడింది. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందన లభిస్తున్నట్లు ఆలయ ప్రధానఅర్చకులు వీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ ధర్మకర్త కె.శ్రీనివాసరావు, ఆమంచి శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు బ్యాచుల వారీగా పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారికి పెద్దఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు.వివిధ ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో స్వామివారికి పూజలు చేసి, స్వామివారు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ 27సార్లు ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. తొమ్మిది వారాలపాటు ముడుపులు పూజలు చేయడంతో భక్తులకు మానసిక ప్రశాంతత, మంచి కలుగుతుందని భక్తులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు గోపాలకృష్ణ భారతిలతోపాటు భక్తజనం పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు కృష్ణమోహన్ ఆచార్యులు, కె.మురారి, బృందావనం, ఉదయ కృష్ణమాచార్యులు,పవణ్ కళ్యాణ్ ఆచార్యులు, మనోజ్ వంశీ కృష్ణమాచార్యులు, విహారి, ప్రసాద్,మనోజ్, శ్రీకర్లు పాల్గొన్నారు.

అంజలి శనివారం ప్రధాన రహదారి స్వప్నం సాకారం

పంచాయతీ కేంద్రానికి వెళ్లాలంటే నాడు నరకం... నేడు సునాయాసం
పంచాయతీ రాజ్ శాఖ జేఈఈ బాలకిషోర్ కృషి అభినందనీయం
సర్పంచ్ రాజబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు, సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు

విశాలాంధ్ర-చింతపల్లి: నాడు నరకాన్ని తలపించే అంజలి శనివారం ప్రధాన రహదారికి నేటికీ మోక్షం లభించింది. స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్లకు అంజలి శనివారం పంచాయతీ ప్రజల కల సాకారమయింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ, ఎంతోమంది అధికారులు వచ్చి పోయినప్పటికీ అంజలి శనివారం పంచాయతీలోని గ్రామాల ప్రజల రహదారి, రవాణా సమస్యలకు పరిష్కారం చూపలేకపోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, పాడేరు ఐటిడిఏ పిఓ లు, వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ సిపిఐ పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ పంచాయతీలో రహదారి, రవాణా సౌకర్యాల కల్పనకు ఏ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించని పరిస్థితి. ప్రతిపక్షాలలో ఉండగా ఆ రహదారి సమస్యపై ఉద్యమించిన వారు సైతం అధికారంలోకి వచ్చాక ఆ సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేసిన దాఖలాలు లేవు. అటువంటి క్లిష్ట పరిస్థితులలో ఈ పంచాయతీకి చెందిన అన్ని గ్రామాల ప్రజలు రహదారి, రవాణా సమస్యతో సతమతం అయ్యేవారు. వర్షాకాలంలో అయితే దాదాపు అంజలి శనివారం పంచాయతీకి వెళ్లాలంటే ప్రయాణికులు, వాహనదారులు సైతం ప్రత్యక్ష నరకాన్ని చూసేవారు.

ఎప్పటికైనా ఈ రహదారికి మోక్షం కలుగుతుందా అనే మీమాంస లో ఉన్న పంచాయతీలోని ప్రజలకు ఎట్టకేలకు ఆ పంచాయతీకి తారు (బీటీ) రహదారి సమకూరడంతో రహదారి సమస్యతో పాటు రవాణా కష్టాలు కూడా తీరే భాగ్యం కలిగిందని పంచాయతీకి చెందిన వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏడు దశాబ్దాల స్వప్నం నేటికీ సాకారం అయిందని ఈ ప్రాంతీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పేట్ల రాజబాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సిపిఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్లకు అందరి సహకారంతో అంజలి శనివారం పంచాయతీ కేంద్రానికి బీటీ (కారు రోడ్డు) రహదారి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది అధికారులు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు, పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ ఏఈ బాలకిషోర్ ప్రత్యేక చొరవతో తమ పంచాయితీకి రహదారి సమస్య పరిష్కారం అయిందని, అదే క్రమంలో రవాణా సౌకర్యం కూడా మెరుగుపడే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. 1947 ఆగస్టు 15వ తారీఖున దేశానికి స్వాతంత్ర్యం లభిస్తే అంజలి శనివారం పంచాయతీ కి 78 ఏళ్ల తర్వాత 2025లో ఆగస్టు నెలలోనే బీ టి (తారు రోడ్డు) రహదారి అందుబాటులోకి వచ్చి స్వాతంత్ర్య ఫలం సిద్ధించిందని, రహదారి నిర్మాణానికి నాటి నుంచి నేటి వరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి, అదే క్రమంలో సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

మాదక ద్రవ్యాల నిరోధక & మహిళల అక్రమ రవాణా నిరోధకచట్టంపై అవగాహన

విశాలాంధ్ర-చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక, మహిళల అక్రమ రవాణా నిరోధకచట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. గోపాలకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్త్రీలకు లైంగిక వేధింపులు ఎదురైతే ఈ యాప్ ఉపయోగపడుతుందని, మాదక ద్రవ్యాలు బానిస అయితే వివిధ రకాలైన చెడు అలవాట్లు, చెడు ఆలోచనలు వస్తా యని, స్వీయ నియంత్రణను కోల్పోతారని, ప్రతి విద్యార్థి దీనిని దృష్టిలో పెట్టుకొని మంచి భవిష్యత్ కోసం ప్రణాళికలు వేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. తరువాత ముఖ్యఅతిథి గోపాలకృష్ణ, రమేష్ లను అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్, సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్.అవనమ్మ, కె. శకుంతల, ఎం.నాగ మోహన్ రావు, బి.శ్రీనివాసరావు, ఆర్.మౌనిక, వి. మౌనిక,ఎన్. ఆనంద్, ఎన్ వివిఎస్ఎన్ మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై పై అవగాహన



విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మహి ళల భద్రత, సైబర్ నేరాల నివారణ, శక్తీయాప్ రిజిస్ట్రేషన్ లపై అవగాహన కార్యక్రమం గురువారం వారం శక్తి యాప్ పై ఎస్సై అప్పలరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మంచి స్పర్శ, చెడు స్పర్శ ల గురించి, స్త్రీ భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ గురించి, అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించి వారికి అర్థమయ్యే రీతిలో బధిరుల సంకేత భాషలో, దృశ్య పాఠాల రూపంలో అవగహన కల్పించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం బూత్ ఇన్చార్జిలకు సన్మానం

విశాలాంధ్ర-చింతూరు: అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు మండలంలోని వేగితోట గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు 354 బూత్ లో 100% పూర్తి చేశారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్ లు సరియం ప్రశాంత్, కోబూత్ ఇంచార్జ్ వంజం రాజు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇల్లా చిన్నారెడ్డి. క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు. సీనియర్ నాయకులు ఆకోజు నూకాచారి కోక్లస్టర్ పొదిలి రామారావు యూనిట్ ఇంచార్జ్ శీలం తమ్మయ్య సయ్యద్ ఆసిఫ్ పల్లాల రమణారెడ్డి తుర్రం సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ



విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆగస్టు 9న ఘనంగా నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆదివాసీ దినోత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఆయన ఛాంబరులో గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా ఈ ఉత్సవాన్ని నిర్వహించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గిరిజన లబ్ధిదారులకు భూపట్టాలు, గృహ పట్టాలు, వ్యవసాయ పనిముట్లు, ఇతర ఉపకారణాలు, ఆర్థిక లబ్ధిని చేకూర్చే చెక్కుల పంపిణీ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక, ఆర్చరీ పోటీలను నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, రైతులకు ఈ విషయాన్ని ముందుగా తెలియజేసి జయప్రదం చేయాలన్నారు. సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలని, గిరిజనాభివృద్ధి కోసం ఆది కర్మయోగి కార్యక్రమం అమలుకానుందని, చిత్తశుద్ధితో ఈకార్యక్రమాన్ని అమలు చేయాలని పీఓ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో డీఆర్ఓ కె. హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డ్వామా, డిఆర్డిఏ పీడీలు కె.రామచంద్ర రావు, ఎం.సుధారాణి, ఐటిడిఏ ఏపిఓ ఎ.మురళీధర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పార్టీని నమ్ముకుని క్రమశిక్షణ గల కార్యకర్తగా ఎంతో పేరు పొందిన యేగిరెడ్డి నారాయణరావు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర అక్కడికి చేరుకొని కార్యకర్త పాడెను తన భుజాలపై మోసుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందిన నారాయణరావు తెలుగుదేశం పార్టీ యొక్క విధేయత గల కార్యకర్త. గురువారం ఉదయం నారాయణరావు మృతి చెందడంతో స్వగ్రామ మైన నర్సిపురం గ్రామం వెళ్లి అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి పార్టీ జెండాను ఆయన పార్థీవ దేహంపై ఉంచి ఎమ్మెల్యే విజయ్ చంద్ర కన్నీటి పర్యంతమయ్యారు. అంతేకాక పార్టీ పరంగా ఆ కుటుంబానికి అండగా ఉంటా మని ఓదారుస్తూ నారాయణరావు అంతిమయాత్రలో చివరి వరకు పాల్గొని పాడెను తన భుజాలపై మోసుకొని ముందుకు నడిచారు. క్రమశిక్షణ, నిబంధన గల కార్యకర్తగా నారాయణరావుకు టీడీపీ కుటుంబంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు.

ఆదివాసీలకు 100శాంతం రిజర్వేషన్ కల్పించాలి

రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి
ర్యాలీగా వెళ్లి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు వినతి
ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నిరుద్యోగుల సంఘం

విశాలాంధ్ర-పాడేరు: ఆదివాసీ స్పెషల్ డి ఎస్ సీ సాధన కమిటీ, నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జీసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ కోకన్వీనర్ కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ మెగా డీఎస్సీలో ఆదివాసులకు 100కు 100శాతం ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయం ని ముట్టడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదివాసి స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని రేపు ఒకటో తేదీ నుండి జరుగుతున్న జీప్ జాతను విజయవంతం చేయాలని, ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజు సీఎం నారా చంద్రబాబు నాయుడు, స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ, జిసిసి రాష్ట్ర చైర్మన్ లేకపోవడంతో టిడిపి సీనియర్ నాయకులు పాండురంగ స్వామి వారి నాయకత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు దగ్గర ర్యాలీగా వెళ్లి ఆదివాసి స్పెషల్ డిఎస్సి పై ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని,అసెంబ్లీలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి, ఆదివాసి ప్రాంతంలో 100కు 100 శాతము ఉద్యోగాల కోసం పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ రాధాకృష్ణ డీఎస్సీ అభ్యర్థులు ఎం భవాని రాణి కృష్ణం పాడల్ శంకర్ రాజం నాయుడు రాజు ప్రవీణ్ విష్ణుమూర్తి. వినయ్ చలపతి, జి.బాను సిహెచ్ రావు ఏజెన్సీ డిఎస్సీ సాధన కమిటీ మేద భవాని ఆదివాసీ నిరుద్యోగుల సంఘం బలికే రామకృష్ణ పడాల్, శిరగం భవాని, శంకర్ కాంగు సుధీర్, చనేటి పలాసి శంకర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ రద్దు

వ్యవసాయ శాఖ ఏవో

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఎరువులు క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణ యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేయకపోతే వారి వారి లైసెన్సులను రద్దు చేసి దుకాణాలలో సీజ్ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏవో అశోక్ హెచ్చరించారు. ఇటీవల విశాలాంధ్రలో ప్రచురించిన "ఒరిస్సా తరలిపోతున్న ఎరువులు" అన్న కథనానికి ఆయన స్పందిస్తూ గురువారం స్థానిక మార్కెట్ యాడ్ లో గల ఏడిఏ కార్యాలయంలో ఎరువుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వ్యాపారస్తులకు పలు కీలక సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్లో ఎరువులను సక్రమంగా రైతులకు అందేలా విక్రయాలు చేయాలని, శాఖా పరంగా ఎప్పటికప్పుడు తమ నిఘా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మకాలు చేయాలని ఆదేశించారు. స్పష్టంగా స్టాక్ రిజిస్టర్, ఎరువులు విక్రయిస్తున్న బిల్లులు, ధరల పట్టిక ఉండాలని తెలిపారు. ఎరువులను స్వార్ధ ప్రయోజనాల కోసం ఇతర ప్రాంతాలకు తరలించిన అక్రమ నిలవలోంచినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తే దాడి చేసి కేసులు నమోదు చేస్తామని, రైతు డిమాండ్లను బట్టి ఎరువులను అందించాలని అన్నారు. భూస్వాములకు అత్యధికంగా ఎరువులను విక్రయించి సాధారణ రైతులకు అవస్థలకు గురి చేస్తే సహించేది లేదని ఖరీఫ్ సీజన్లో ఎక్కడ కూడా ఎరువులు కొరత రాకూడదని ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ప్రతి డీలర్ తమ వద్ద ఉన్న ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు కార్యాలయానికి రోజువారి నివేదిక ఇవ్వాలని తెలిపారు.

డి-సిర్లంలో 'ఇంటింటికి తెలుగుదేశం-సుపరిపాలనలో తొలిఅడుగు 4.1

మంత్రి సంధ్యారాణికి ఘన ఘన స్వాగతం పలికిన ప్రజలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం పరిధిలోని మక్కువ మండలంలోని డి-సిర్లం గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల నుంచి వచ్చిన ప్రజాభిప్రాయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు పారదర్శకంగా తీసుకువచ్చే దిశగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరాలి అన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికై చర్యలు చేపడుతున్నాం. ప్రతి కుటుంబాన్ని సాధికారత వైపు నడిపించడమే మా లక్ష్యం. గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజల మధ్యలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ఒక ప్రజా ప్రభంజనంలా సాగింది. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల్లో ఒక కొత్త ఆశా సంచలనం నెలకొనడంతో, సమగ్ర అభివృద్ధి సాధనకు ఈ కార్యక్రమం నాంది పలికిందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు దాసరి కేశవరావు గోంగాడ భూషణ్ రావు పట్నాల శ్రీనివాసరావు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వర్షాధారంతో పొలాలలో నాట్లు వేసిన రైతాంగం...

భానుడు భగభగలో ఎండుతున్న పంట పొలాలు

విశాలాంధ్ర-వీరఘట్టం : సాగునీరు అందక ఎండుతున్న నారుమడ్లు గుమ్మిల్లోను ఉట బావుల్లోనుఉన్న నీరును ఇంజన్లతో తోడి కాపాడుకుంటున్న రైతులు దున్నపోతుమీద వానపడ్డ చందంగా వ్యవహరిస్తున్న జలవనరుల శాఖ పారదర్శకతో వ్యవహరిరంచకపోయినా సాగునీటి సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డ అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పాలకొండ ప్రాంత రైతాంగం గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూల్కె 16న తోటపల్లి ప్రాజెక్టు నుంచి సాగునీరు విడిచిపెట్టామని ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంతో అర్భాటంగా చెప్పిన జలవనరుల శాఖ నీటి సంఘాల అధ్యక్షులు పాలకొండ చివర ఆయకట్టు భూములకు సాగునీరందక రైతులు ఇటీవల పడ్డ వర్షంతో అధిక పెట్టుబడులతో సాగు చేశారు.వరుణుడు పెడముఖం పెట్టడం భానుడు భగభగలతో నాట్లు వేసిన పొలాలు పగళ్లు బారడంతో అవకాశం ఉన్న చోట రైతులు ఇంజన్లు పెట్టుకొని పంటను కాపాడుకుంటున్నారు.ఎన్ని పర్యాయాలు విన్నవించినా దున్నపోతుమీద వర్షం పడ్డ చందంగా పాలకొండ జలవనరుల శాఖ వ్యవహరిస్తుంది అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు స్థానిక సబ్ కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ వారి వద్ద షట్టర్లు ఏర్పాటు చేయాలని, లస్కర్లను వేయాలని రైతులతో చర్చలు జరిపారు.అందుకు జలవనరుల శాఖ అంగీకారించి తీరా ఉన్నత అధికారుల ఆదేశాలను పెడచెవి పెట్టి సాగునీరు విడుదల చేసి చేతులు దులుపుకుంది. కానీ చివరి ఆయకట్టు ప్రాంత రైతులకు నేటికీ కూడా సాగునీరు రాకపోవడంతోవేసిన పంటలు చనిపోయి కొన్ని చోట్ల పొలాలు చదలు పడుతున్నాయి అని వెల్లడించారుస్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించాలని యావత్ రైతాంగం విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు, దీనికి తోడు ఎరువుల కొరత తీవ్రంగా ఉంది.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించి రైతుల మన్నలను పొందాలని అభ్యుదయ రైతు ప్రసాదరావు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

పెట్రోల్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర-పాడేరు: పెట్రోల్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని యూనియన్ కార్యదర్శి సోమేష్ అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో జీ.సీ.సీ, ఐ.టి.డి.ఎ. పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏ. ఐ.టీ.యు.సి. అనుబంధం)ఆధ్వర్యంలో పాడేరులో సమావేశం నిర్వహించారు. సందర్భంగా యూనియన్ కార్యదర్శి సోమేష్ మాట్లాడుతూ జిల్లాలో జి.సి.సి, ఐ.టి.డి. ఏ ల ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయటం లేదని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతన జీ.ఓ. ప్రకారం ఏ బంకులోనూ, ఏ కేటగిరీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిర్ణీత పని గంటలు అమలు కావడం లేదని,కార్మిక చట్టాలను అనుసరించి ఈ.ఎస్.ఐ. వైద్యం, పీ.ఎఫ్. రికవరీ కూడా అమలు జరగడం లేదన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీ సీ సీ, ఐటిడిఎ ఆధ్వర్యంలోనీ పెట్రోల్ బంకుల్లో కార్మిక చట్టాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులను కోరటం జరిగిందన్నారు. అన్ని కేటగిరి కార్మికులకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని,అధనపు పని గంటలకు ఓవర్ టైమ్ జీతం చెల్లించాలని,కార్మికుల జీతాలు వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేయాలని,కార్మికులకు జీత బత్యాల వివరాలు పే స్లిప్పులు. ద్వారా ఇవ్వాలని,కార్మికులు అందరికీ ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్. సదుపాయం కల్పించేలా జీ. సీ. సీ, ఐటిడిఎ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి కార్మికులకు అందించేలా చూడాలన్నారు.థర్డ్ పార్టీ ఏజెన్సీ అయిన యాజమాన్యం నేటికి జీతాలు సక్రమంగా సకాలం లో అందించకుండా ఉండటమే కాకుండా యూనిఫాం, సేఫ్టీ వస్తువులు అందించటం లేదని,వేతనాలు తో కూడిన నెలవు దినాలు అమలు చేయటం లేదన్నారు.కావున థర్డ్ పార్టీ మ్యాన్ పవర్ ఏజెన్సీ ను రద్దు చేసి జి.సి.సి. పెట్రోల్ బంక్ లలో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని జి.సి.సి. ఉద్యోగులుగా వరిగణం లోకి తీసుకోవాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే బంక్ ఉద్యోగుల డిమాండ్స్ అమలుకై ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఉద్యమాలు చేయటానికి సంసిద్ధం అవుతామని తెలిపారు. ఈ సమావేశం లో యూనియన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు,శ్రీకాంత్, సహాయక కార్యదర్శి మోహన్,కోశాధికారి శ్రీకాంత్,యూనియన్ నాయకులు రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేటలో జోరుగా గిరిజనేతరుల అక్రమ కట్టడాలు...

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-హుకుంపేట: గిరిజనులకు కల్పించిన 1/70 భూ బదలాయింపు చట్టాన్ని ధిక్కరించి స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ మోదకొండమ్మ గుడి నుండి రాళ్లగడ్డ వరకు రోడ్డుకి ఇరువైపులా మరియు గ్రామ మధ్యలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలను నిర్మిం చుకుంటున్నారు. అరకు పాడేరు ప్రధాన రోడ్డు స్థానిక మండల కేంద్రం హుకుంపేటలో ఈరువైపులా శాశ్వ త గృహ నిర్మాణాలు, షాపులు నిర్మించుకుంటున్న సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై స్థానిక గ్రామస్తులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఫిర్యాదులు చేస్తే నామమాత్రంగా నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు హైవే రోడ్డు విస్తరణలో భాగంగా షాపులు తొలగించాలని చెప్తున్న గిరిజన నేతలు మాత్రం అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ విచ్చ లవిడిగా అక్రమ నిర్మాణాలను చేప ట్టుకుంటున్నారు.దీనిపై గ్రామస్తులు స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ఆ గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. అక్కడే కాకుండా వార పుసంత స్థలాలను, జిసిసి స్థలాల ను ఆక్రమించి గిరిజనేతరులు శాశ్వ త గృహాలు, షాపులు నిర్మించుకుం టున్నారు.గ్రామంలోని చదువుకున్న నిరుద్యోగ యువత వివాహాలు చేసుకుని జీవనోపాధి కోసం రోడ్డు కిరువైపులా చిన్న చిన్న దుకాణాలు నిర్మించుకోవడానికి షెడ్లు ఏర్పాటు చేస్తే వెంటనే అక్కడికి వాలిపోయి తొలగించే రెవెన్యూ అధికారులు, గిరిజన చట్టాలను ఉల్లంఘించి గిరిజ నేతరులు మాత్రం శాశ్వత షాపులు, గృహ నిర్మాణాలు చేప డుతున్న ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. అది కూడా ఏదో కనిపించని మారు మూల స్థలంలో నిర్మించుకుంటే ఏదో ఏమో అనుకోవచ్చు, కానీ అందరికీ బహిరంగంగా కనబడే అల్లూరి జిల్లాకు కూతవేట దూరం లో గల హుకుంపేట ప్రధాన రోడ్డు కిరువైపులనే నిర్మిస్తున్న జిల్లా స్థాయి అధికారులు, స్థానిక రెవె న్యూ శాఖ అధికారులు,పంచాయ తీ అధి కారులు పట్టించుకోకపోవ డం విచారకరం. ఇప్పటికైనా తక్ష ణమే జిల్లా స్థాయి అధికారులు, స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి మండల కేంద్రంలో గిరిజ నేతరులు నిర్మిస్తున్న అక్రమ కట్టడా లను వెంటనే తొలగించాలని గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ముమ్మరంగా వరి నాట్లు

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయితీలో రైతులు పొలం పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. దమ్ము పట్టడం వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. తెల్లవారు జామునే మహిళలు, పురుషులు రైతులందరూ పొలం పనులకు వెళ తున్నారు. వరినట్లు చివరి దశకు చేరుకున్నాయి. ఎటు చూసినా వ్యవసాయ పనుల్లోనే రైతులు నిమగ్నమయ్యారు.

భూములు దానం చేసిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలి

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-అరకులోయ : మండలంలోని మజ్జివలస గ్రామంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం భూములు దానం చేసిన బొండం, మజ్జి వలస గ్రామ రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. గురువారం మజ్జి వలస ఏకలవ్య పాఠశాల ఎదుట గిరిజన రైతులతో జరిగిన నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి మజ్జివలస, బొండం గ్రామాల రైతులు సహృదయంతో భూములు దానం చేశారని 2013 భూ చట్టం ప్రకారం భూములు దానం చేసిన కుటుంబీకులకు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఉద్యోగాలు కూడా కల్పించాలని సురేంద్ర అన్నారు. అయితే 18 ఎకరాల భూములు తీసుకున్న ప్రభుత్వం ఏకలవ్య పాఠశాల నిర్మాణాన్ని చేపట్టి భూములు ఇచ్చిన రైతులను తీవ్రంగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. 16 మంది రైతులు ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూములు దానం చేస్తే ఎంతవరకు నష్టపరిహారం చెల్లించకపోగా కనీసం ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు కల్పించలేదని ఏళ్ళ గడుస్తున్న తాత్సారం చేస్తున్నారేతప్ప రైతులు గోడును ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన వాపోయారు. భూములు సేకరించేదాకా రైతులను అనేక విధాలుగా మభ్యపెట్టి తీరా భూములు సేకరించి ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు అధికారులు దగా చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరా ఐటీడీఏ పీవో, గురుకుల పాఠశాలల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు స్పందించి ఏకలవ్య పాఠశాల కోసం భూములు దానం చేసిన 16 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల కార్యదర్శి బుజ్జి బాబు, ఉపాధ్యక్షులు రామారావు, మజ్జివలస పీసా కమిటీ కార్యదర్శి అప్పన్న, గ్రామస్తులు పరశురాం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీ మండల నూతన కమిటీ సమావేశం విజయవంతం

వైసిపి పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి



విశాలాంధ్ర-జీకే విధి : జీకే వీధి మండల కేంద్రం లో కల్యాణ మండపం వద్ద ఇటీవలే నూతన మండల కమిటీ ఏర్పడిన సందర్భంగా పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిని జీకే వీధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమం ఉద్దేశించి మండల అధ్యక్షులు గిరిప్రసాద్, ఎంపీపీ కుమారి మాట్లాడుతూ పార్టీ లో క్రమ శిక్షణ కలిగి, అంకిత భావం తో పని చేస్తే తగిన సమయంలో ఖచ్చితంగా పార్టీ లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుంది అని అన్నారు. ఇదే ఉత్సాహం తో పార్టీ నిర్దేశించే కార్యక్రమాల్లో కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలనీ 2029 లో మళ్ళీ మన జగనన్న ను ముఖ్య మంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, నడిగట్ల రాజు, ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ,కోఆప్షన్ దావీదు, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు వీల బుజ్జి బాబు, చంటిబాబు, చందర్ రావు, మండల యువత అధ్యక్షులు కొర్ర బాబి,కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ శ్రామిక కాంగ్రెస్ రెండవ వార్షిక జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-బెలగాం : ఈస్ట్ కోస్ట్ శ్రామిక కాంగ్రెస్ రెండవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ను గురువారం బొబ్బిలిలో నిర్వహించారు. బొబ్బిలి బ్రాంచ్ కార్యదర్శిగా పోలా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సెంట్రల్ ఆఫీసు బేరర్ ఇ. ఈశ్వరరావు (భుబనేశ్వర్) హాజరయ్యారు. రైల్వే శ్రామిక కాంగ్రెస్ కార్మిక సభ్యులు బి. సోమేశ్వరరావు (ట్రెజరర్), జి. సురేష్ కుమార్, ఎ. రమేష్ నాయుడు, ఎం. సుధాకర్, డి. వెంకన్న తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేసారు.

ఛలో కోయ్ త్తోర్ పండూం దక్కట్

ఆదివాసి గిరిజన సంఘం

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కోయ్ త్తోర్ పండూం దక్కట్ - కూనవరం కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్,నాయకులు కారం సుందరయ్య పులి బొజ్జీలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం వి ఆర్ పురం మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పాఠశాలలో ప్రచారం నిర్వహించడం జరిగిందని, కనుమరుగవుతున్న ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. ఆదివాసి ఆటపాట మరియు అనేక రకాల నృత్యాలు చేయబడతాయని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీలంతా కోయ్ త్తోర్ పండూం దక్కట్ - కూనవరం కార్యక్రమానికి తరలివచ్చి మన ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు ఆసు.లక్ష్మయ్య, గొర్రె రాజు, వుయికా.దుర్గారావు, కారం.ధర్మరాజు, ఆత్మకూరి కాంతారావు, బొప్పెన రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై ఆగస్టు 2న జరిగే ధర్నాను జయప్రదం చేయండి : ఫాప్టో

విశాలాంధ్ర-బెలగాం : ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు మరియు పెండింగ్ డిఎ పిఆర్సి సమస్యలపై ఆగస్టు 2వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ఫ్యాప్టో నాయకత్వం పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సుమారు 20 వేల కోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలు పడిందని వీటిని వెంటనే చెల్లించాలని పెండింగ్ లో ఉన్న మూడు డిఎలను మంజూరు చేయాలని 12వ పిఆర్సి కమిషన్ ను తక్షణమే నియమించి ఐఆర్ ప్రకటించాలని ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమాల నుండి విముక్తి కలిగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ ధర్నాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత నాలుగేళు గా ఉపాధ్యాయుల యొక్క పిఎఫ్ సరెండర్ లీవులు జిఐఎస్ చెల్లింపులు జరగలేదని అదేవిధంగా 11వ పిఆర్సి బకాయిలు డిఎల బకాయిలు ఇప్పటికైనా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల ద్వారా చదువు చెప్పే పరిస్థితి లేకుండా పోతుందని కావున ఈ ఆన్లైన్ అప్లోడ్ బాధ్యతను ఇతర బోధనేతర కార్యక్రమాలను తప్పించాలని కోరారు. ఈ ధర్నా సన్నాహ సమావేశంలో ఫ్యాప్టో చైర్మన్ పి. కూర్మినాయుడు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. భాస్కరరావు హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రత్నాకరరావు, ఏపీటీఎఫ్ నాయకులు ఎం. స్వామినాయుడు, సాప్ నాయకులు ఉత్తరావిల్లి గోవిందనాయుడు పాల్గొన్నారు.

లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా తెరిపించాలి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : గత వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై మూతబడిన లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సంబంధిత అధికారులు, యాజమాన్యానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు. చాలా కాలంగా మూతబడి ఉన్న సీతానగరం షుగర్ ఫ్యాక్టరీని జాతీయ న్యాయ సేవా సాధికార సంస్థ సభ్యులు (ఆర్పీలు) గురువారం పరిశీలించారు. షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులు ఉద్యోగుల సంఖ్య ఆర్థిక వనరులు ముడిసరుకు తదితర అంశాలపై ఆర్పీలు సమీక్ష నిర్వహించగా, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో చాలామంది కార్మికులు రోడ్డునపడ్డారని, పలువురు కార్మికులు మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీను అధికారులు పట్టించుకోకపోవడంతో కంపెనీ దివాలా తీసిందన్నారు. అలాగే కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. షుగర్ ఫ్యాక్టరీని త్వరగా తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించ డంతోపాటు మరణించిన కార్మికులకు ఆర్థిక సాయం, పిఎఫ్ అందించాలని అధికారులను, కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వం నుండి తగిన మద్దతు అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, లాభనష్టాలను పక్కనపెట్టి ఫ్యాక్టరీలో వెంటనే పునరుత్పత్తి ప్రారంభించాలని సూచించారు. అక్కడ ట్రాన్స్ఫార్మర్ దొంగలించబడిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో మాట్లాడి త్వరగా నిందితులను పట్టుకుని, రికవరీ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

ప్రతిఇంటిలో ఒకరు పారిశ్రామిక, వ్యాపారవేత్తగా ఎదగడం చంద్రబాబు లక్ష్యం

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోనూ ఒకరు పారిశ్రామిక వ్యాపారవేత్తగా ఎదగడం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురంలో గురువారం శుభమస్తు కళ్యాణ మండపంలో నిరుద్యోగులు యువకుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 95% మంది ఉద్యోగులు కేవలం ఐదు శాతం మంది పారిశ్రామిక, వ్యాపారవేత్తల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. అందరూ బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించాలని తాపత్రయపడటం సరికాదని పారిశ్రామికవేత్తలుగా వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. రోడ్డు పక్క చిరు వ్యాపారం చేసుకునే వ్యక్తి రోజుకు వేలాది రూపాయల సంపాదిస్తారని ఏ ఉద్యోగి అంత మొత్తం సంపాదిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుద్యోగులు యువకుల ఆలోచనలో మార్పు రావాలని కోరారు. పారిశ్రామిక వ్యాపారవేత్తలను ప్రోత్సహిం చేందుకు సీడాఫ్ సంస్థ అనేక అవకాశాలను కనిపిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సు తర్వాత పార్వతీపురం లోని చాలామంది యువకులు పారిశ్రామిక వ్యాపారం రంగాల వైపు ముగ్గు చూపుతారని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ - సర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధులు, సెంట్యూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్,నియోజకవర్గ , పట్టణ మరియు మండల ఔత్సాహిక యువత , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-బెలగాం: ఆశా సమస్యల పరిష్కార వేదికను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అధ్యక్షతన జిల్లా కేంద్రంలో గల ఎన్జీఓ హొం లో గురువారం నిర్వహించారు. ఆశా గ్రీవెన్స్ కు ప్రతీ పిహెచ్సీ నుండి ఒక ఆశా కార్యకర్త ప్రతినిధిగా హాజరయ్యారు. వారి సమస్యలను గ్రీవెన్స్ లో ప్రస్తావించి ఫిర్యాదులను డిఎంహెచ్ఓకు అందజేశారు. వీటిలో ప్రధానంగా వారి విధి విధానాలకు సంబంధించి ఆశ జాబ్ చార్ట్ మేరకు విధులు అమలయ్యేలా ఉండాలని పలు సమస్యలను నివేదించారు. గ్రీవెన్స్ లో అందజేసిన ఫిర్యాదులను పరిశీలించి తగు పరిష్కారం చూపుతామని డిఎంహెచ్ఓ వారికి తెలియజేశారు. ప్రతీ ఆశా కార్యకర్తకు గుర్తింపు కార్డు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఎపిడిమియలజిస్ట్ డా. కౌశిక్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిసిఎం విజయలత, హెచ్ఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంగలమడుగులో గ్రామ సభ



విశాలాంధ్ర-అడ్డతీగల : ఇటీవల వంగలమడుగు గ్రామంలో భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ కలహం భార్య మృతితో బాధాకరమని పేర్కొంటూ, ఈ రోజు గ్రామంలో ఒక ప్రత్యేక అవగాహన సభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి స్థానిక ఎస్ఐ శ్రీ పార్థసారథి గారు నేతృత్వం వహించారు.సభలో మాట్లాడిన ఎస్ఐ గారు, "ఎవరికైనా కుటుంబ సమస్యలు ఉన్నా, చట్టబద్ధమైన సహాయం కోసం పోలీసులను ఆశ్రయించాలి. న్యాయాన్ని మించిన చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి," అని అన్నారు. అలాగే గ్రామస్తులు నాటు సారా, గంజాయి వంటి అక్రమ పదార్థాల విక్రయం గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, పోలీస్ కానిస్టేబుల్ శ్రీ బాబురావు, రైటర్ సూరిబాబు అలియాస్ బద్రి మరియు ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థులూ సభలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

అంతర్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో సీతామహాలక్ష్మి



విశాలాంధ్ర-చింతపల్లి : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశు భ్రతను పాటించడం వలన ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఎంపీడీఓ సిహెచ్ సీతామహాలక్ష్మీ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్ తో కలిసి గురువారం ఆమె అంతర్ల గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా మురుగు కాలువల పరిస్థితిని, పూడిక తీత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం వలన గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి సహకరించాలని సూచించారు. కచ్చితమైన పారిశుధ్య పద్ధతులు పాటించడం వల్ల దోమల వ్యాప్తిని నిరోధించవచ్చని, అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో త్రాగునీటి కొరత ఉందని ఆమె దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులతో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా గ్రామస్థుల సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించడం పట్ల ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా అంబేద్కర్, అంతర్ల డ్రైనే గ్రామస్తులు పాల్గొన్నారు.

సిజేరియన్ డెలివరీలు ప్రారంభం

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : మండలంలోని చిన మేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిజెరియన్ డెలివెరీలు గురువారం ప్రారంభమయ్యాయి. గైనకాలజిస్ట్ డాక్టర్ ధర్మాన పూర్ణ చంద్రిక ఆధ్వర్యంలో అనస్తియా నిపుణులు డాక్టర్ కురుమోజు వాసు కలసి చిన మేరంగి గ్రామానికి చెందిన బి హేమలత అనే గర్భవతికి సిజెరియన్ డెలివరీ విజయవంతంగా పూర్తి చేశారు.దీనికి చినమేరంగి గుమ్మలక్ష్మి పురం హెడ్ నర్సులు ఎమ్. రాజేశ్వరి ఆర్. మంగ చిన మేరంగి సి హెఛ్ సి స్టాఫ్ నర్సులు తమ సహకారన్ని అందించారు.

ప్రజల్లో కూటమి పాలనపై వ్యతిరేకత

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రజలకు అసత్య హామీలిచ్చి, గద్దినెక్కిన చంద్రబాబు పాలనపై రాష్ట్ర ప్రజలు తీవ్ర వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మరికొద్ది రోజుల్లో ప్రజలే స్వచ్ఛందంగా ప్రభుత్వంపై ఆందోళన చేస్తారని ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ఇంటికో వంచన కార్యక్రమం గురువారం మండలంలోని తాళ్లబురిడిలో నిర్వహించారు. మండల జడ్పిటిసి బలగ రేవతి, వైఎస్ఆర్సిపి కీలక నేత నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జోగారావు ప్రజలతో మాట్లాడుతూ గడిచిన ఏడాదిన్నరగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారని, రాష్ట్రాన్ని అబద్ధాల పుట్టగా మార్చారని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ రోజులు గడుపుతున్నారని మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరికొద్ది నెలల్లో కూటమి యొక్క పాలన చూసి ప్రజలే రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తారని ఎద్దేవా చేశారు.

ఆర్ఎంపి, పిఎం పి క్లినిక్లను పరిశీలించిన బృందం

విశాలాంధ్ర-పాచిపెంట: పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ వైద్య పోలీస్ శాఖలు మండల కేంద్రమైన పాచి పెంటలో గల ఆర్ఎంపి పి.ఎం.పి క్లినిక్లను గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. అలాగే మెడికల్ షాపులను వైద్య పరీక్ష నమూన కేంద్రాలను పరిశీలన చేశారు. ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల వద్ద అర్హత ధ్రువపత్రాలను పరిశీలించారు. అర్హతలు లేకుండా పరిమితులు మించి రోగులకు వైద్యం చేయడం చట్ట రిత్య నేరమని, అటువంటి వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తప్పవని మెడికల్ బృందం ఆర్ఎంపి పీఎంపీలుకు హెచ్చరికలు చేశారు. ఈ బృందం లో గురువు నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్ చంద్రదేవ్ మండల రెవెన్యూ తహసిల్దార్ డి రవి లు పాచిపెంట ప్రైవేట్ క్లినిక్లు తనిఖీలు నిర్వహించి వారి అర్హతలు పరిశీలించారు. కేసి నాయుడు ఆర్ఎంపి క్లినిక్ ను మరియు మెడికల్ షాప్ మరియు ల్యాబ్ను తనిఖీ చేశారు. అలాగే బీసీ కాలనీ కాలనీలో నిర్వహిస్తున్న ఆర్ఎంపి క్లినిక్ తనిఖీ చేశారు. ప్రైవేట్ క్లినిక్ నిర్వహిస్తున్న వెంకటరమణ అర్హత లేకుండా వైద్యం రోగులకు ఎలా చేస్తున్నారని తహసిల్దార్ మరియు వైద్యాధికారి హెచ్చరించారు. మీకు ఉన్నఅర్హత పత్రాలు చూపించాలని కోరారు. అదేవిధంగా క్లినిక్ లో క్లోరోక్విన్ ఇంజక్షన్ మరియు డైక్లోఫినిక్ ఇంజక్షన్లు క్లినిక్ లో వినియోగిస్తున్నట్లు గమనించినట్లు వారు తెలిపారు. రెండు ఇంజక్షన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. మెడికల్ బృందంలో వైద్యాధికారి, మండల తహసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ స్టేషన్ ఎస్ఐలు బృందంగా వెళ్లి ఈ తనిఖీలు నిర్వహించినట్లు తహసీల్దార్ తెలిపారు.

మండల అధ్యక్షులు కొండలరావుకు సన్మానించిన స్వగ్రామస్తులు

విశాలాంధ్ర-జికే వీధి : వంచల పంచాయతీ చెరపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పోత్తూరు కొండలరావు తన స్వగ్రామం చెరపల్లి గ్రామస్తులు కుటుంబికులందరు కలిసి దుస్సాల్వతో సన్మానించి కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబీకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కొయ్యూరు మండల బిజెపి నేతలు

విశాలాంధ్ర-కొయ్యూరు : పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మచ్చుల మంగతల్లిని కొయ్యూరు మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా కొయ్యూరు మండలానికి చెందిన బిజెపి నేత మచ్చులు మంగతల్లిని నియమించడంతో బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మంగ తల్లిని ఉపాధ్యాయులు చంద్ర కిరణ్ కొయ్యూరు మండల బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్ పద్మరాజు సన్యాసిరావు బిజెపి జిల్లా నేతలు డివిడి ప్రసాద్ మేడిబోయిన చక్రరావు గాలి దేవుడు నెల్లి సత్యనారాయణ రాంబాబు మల్లేష్ అన్నపూర్ణ సతీష్ తదితర పలువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను దుస్సాల్ వాత సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నేతలతో పాటు పలువురు కూటమి నేతలు కంకిపాటి గిరిబాబు, రమాదేవి మంగతల్లి కి అభినందనలు తెలిపారు.

రుతుక్రమ పరిశుభ్రతపై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-అరకులోయ: రుతుక్రమ పరిశుభ్రత పై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని వైద్యాధికారిని కరుణ,కౌన్సిలర్ నిర్మల అన్నారు. గురువారం అరకులోయ గురుకుల బాలికల జూనియర్ కళాశాల అలాగే కిల్లోగూడ బాలికల ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలలో ఋతుక్రమ పరిశుభ్రత, రక్తహీనత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతినెల రుతుకాల పరిశుభ్రతపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవడమే కాకుండా సహచార విద్యార్థినులకు కూడా రుతుక్రమ పరిశుభ్రతపై చైతన్యపరిచాలని వారు కోరారు. ఋతుక్రమ పరిశుభ్రతతో అనేక ఆరోగ్య రుగ్మతలకు దూరంగా ఉండవచ్చు అన్నారు. అలాగే రక్తహీనత చాలా ప్రమాదకరమని ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు జరిపించుకుంటూ రక్తసాత నమోదును గుర్తిస్తూ అందుకు తగిన విధంగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రక్తహీనత వలన ఒక్కోసారి ప్రాణంతంకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక ప్రధానంగా ఋతుక్రమ పరిశుభ్రతను విద్యార్థినులు కామ జీవితములో ఒక భాగంగా పెట్టుకోవాలని వారు పిలుపునిచ్చారు. జీవన పద్ధతిగా రుతుక్రమ పరిశుభ్రత మారితే ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని వారన్నారు. అనంతరం విద్యార్థినుల సందేహాలకు సమాధానం ఇస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చైతన్య పరిచారు. అంతేకాకుండా రుతుక్రమ సమయంలో సమస్యలు ఉత్పన్నమైతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్ కరుణ, కౌన్సిలర్ నిర్మల విద్యార్థినులకు సమగ్రంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో గురుకుల జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, కిల్లోగూడ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బోధకులు,ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆలోచన ఫలితంగా మారుతున్న అల్లూరి జిల్లా రూపురేఖలు

గంగులయ్య నాయకత్వం లో జనసేన పార్టీ మరింత పటిష్టం

అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

విశాలాంధ్ర-జీకే విధి : జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లాను రెండు సార్లు పర్యటించారని, ఇప్పటివరకు అలా పర్యటించిన ఏకైక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. గురువారం అనకాపల్లిలో ఎమ్మెల్సీ నాగబాబు సారథ్యంలో జరిగిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు."ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడం నిజంగా అదృష్టకరం" అని అన్నారు. ఆయన పరిపాలన వల్ల అల్లూరి జిల్లాలో పలు సమస్యలు పరిష్కార మార్గం పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గూడెం కొత్త వీధి మండలంలోని చీడి గొంది గ్రామం పూర్తిగా రహదారి లేని గ్రామమని, ఇప్పుడది మంచి రహదారితో మెరుగైన వసతులు పొందిందని చెప్పారు. "ఆ గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు" అని వివరించారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి పాడేరు నియోజకవర్గంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానికంగా పార్టీ పరిస్థితి బలంగా ఉందని, ఈ దిశగా ఇన్చార్జ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కృషిని కొనియాడారు.పార్టీ బలోపేతానికి ఇంచార్జి గంగులయ్య యొక్క కృషి మరువలేనిదని, ఆయన లేకపోతే పాడేరు ప్రాంతంలో జనసేన బలహీనపడేదని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయిలో పోటీకి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు."మీ సారథ్యంలో మాకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి" అంటూ ఎమ్మెల్సీ నాగబాబును కోరారు. పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆత్మరక్షణ కోసమే మార్షల్ ఆర్ట్స్

మార్షల్ ఆర్ట్స్ తో తమను తాము రక్షించుకోవచ్చు

ఇంటర్నేషనల్ కోఫోకన్ కరాటే చీఫ్ క్లబ్ ఇన్స్ట్రక్టర్ పాండురాజు

విశాలాంధ్ర-చింతపల్లి : మార్షల్ ఆర్ట్స్ శిక్షణతోనే తమను తాము రక్షించుకోవచ్చునని ఇంటర్నేషనల్ కోఫోకన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ పాకూరు పాండురాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి విద్యార్థినీ, విద్యార్థులకు 45 రోజుల కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పీఎం ఉష పథకం ఆధ్వర్యంలో ఈ శిక్షణను మార్షల్ ఆర్ట్స్ లో బ్లాక్ బెల్ట్ పొందిన బి కే లంబన్న, ఏ రామారావు, కె సురేష్ ల సమక్షంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ (సెల్ఫ్ డిఫెన్స్) పై 45 రోజుల ప్రత్యేక సర్టిఫికెట్ కోర్స్ తో శిక్షణ ఇవ్వబడును అన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఎం ఉషా కోఆర్డినేటర్ డాక్టర్ రమణ, కన్వీనర్స్ పావని, పిడి కిముడు శివరాం కుమార్, నాగేశ్వర రావు, కళాశాల అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

సార అమ్మకం దారులుపై బైండోవర్ కేసులు నమోదు

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో నాటు సార తయారుచేసిన అమ్మకాలు జరిపిన, అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై బైండోవర్ కేసులు గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో 20 మందిపై రూ రెండు లక్షల రూపాయలు పూచి కత్తుతో బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ అమ్మానరావు తెలిపారు .

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రణాళికలు

ఏఎంసి చైర్మన్ ముఖి

విశాలాంధ్ర-పాచిపెంట : నియోజకవర్గంలో గల మార్కెట్ యార్డుల అభివృద్ధికి పాలకవర్గం ఆమోదంతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తెలిపారు మండల కేంద్రమైన పాచిపెంటలో గల మార్కెట్ యార్డు పరిసరాలను గురువారం సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల క్రితం నిర్మాణం చేపట్టిన పాత మార్కెట్ యార్డు గోడౌన్ మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోనికి తీసుకొస్తున్నట్లు తెలిపారు అలాగే రైతుల అవసరతల మేరకు పండించిన పంటను ఎండబెట్టేందుకు ఫ్లాట్ ఫార్ములా తో పాటు ప్రహరీ గోడల నిర్మాణాన్ని కూడా మార్కెట్ కమిటీ ఆమోదం మేరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు రాష్ట్ర స్త్ర శిశు సంక్షేమ క మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సహకారంతో రైతుల అవసరతలను తీర్చేందుకు పాలకవర్గం తీర్మానం మేరకు నూతన పాలకవర్గం అనేక నిర్ణయాలు తీసుకొంటుందనీ అన్నారు అందులో భాగంగా పాచిపెంట మార్కెట్ యార్డ్ ను కార్యదర్శి నరేష్ కుమార్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది తో కలిసి ప రి శీ లి ం చా ర ు . పాచిపెంట మార్కెట్ యార్డ్ కు ప్రహరీ గోడ నిర్మాణం మరియు పాత గోడౌన్ మరమ్మత్తులు. కొత్త గోడౌన్ వినియో గంలోకి తెచ్చేందుకు మక్కువ, దుగ్గేరు యార్డుల్లో గల గోడౌన్ లకు ప్రహరీ గోడలు నిర్మాణం మరియు సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రహరీ గోడలు నిర్మాణం నకు పాలకవర్గం తీర్మానించిందనీ అన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి సహాయ సహకారాలతో రైతు సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్నట్టు తెలిపారు.మంత్రివర్యులు ఆదేశాల మేరకు రైతులకు అన్నీ విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. రైతుల పంటలు కు గిట్టుబాటు ధరలు కల్పన, రైతు పంటలు నిల్వలకు గిద్దంగులు కల్పన, రైతు పంటలు ఎండబెట్టుటకు ప్లాటుఫారం లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

చేపట్టిన వృత్తికి వన్నె తెచ్చిన అధికారిణి ...రామలక్ష్మి

విశాలాంధ్ర -చింతపల్లి: చేపట్టిన వృత్తికి వన్నెతెచ్చిన అధికారినిగా, క్రింది స్థాయి ఉద్యోగుల వద్దనే గాక, ఆ శాఖలో ఉన్నతాధికారులందరి వద్ద మన్ననలు పొందిన వ్యక్తి మద్దు రామలక్ష్మి అని ఆ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టపులి ఝాన్సీ బాయి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఏ సి డి పి ఓ రామలక్ష్మి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమెతోపాటు స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగి అయిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అన్నారు. ఉద్యోగం పొందిన రోజే, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సమయం కూడా తెలిసిపోతుందన్నారు. కానీ విధులలో ఉన్న సమయంలో దానిని గుర్తు పెట్టుకునే అవకాశం లేకపోయినప్పటికీ, ప్రతి ఒక్కరికి ఆ సమయం తప్పక వస్తుందన్నారు. ఈ క్రమంలో ఎంచుకున్న వృత్తిపట్ల చిత్తశుద్ధితో అంగన్వాడీ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా పదోన్నతులు పొంది నేడు ఏ సి డి పి ఓ గా రామలక్ష్మి ఉద్యోగ విరమణ చేస్తుండడం అభినందనీయం అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో 42 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాలలో, వివిధ స్థాయిలలో ఎటువంటి మచ్చ లేకుండా విధులు నిర్వర్తించి తన పరిధిలోని అందరికీ సేవలందించి, అందరి మన్ననలతో నేడు ఉద్యోగ విరమణ కూడా అంతే అట్టహాసంగా నిర్వహించుకోగలగడం అదృష్టం అన్నారు. ఇటువంటి అధికారినిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఉద్యోగ విరమణ పొందిన ఏ సి డి పి ఓ రామలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీల గుండెల్లో మరియు ప్రతి ఇంట ఆకు పచ్చ జెండా ఎగరాలి

విశాలాంధ్ర-అడ్డతీగల: ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటి నుంచి ఆగస్టు 9వ తారీకు వరకు ప్రతి ఆదివాసి గుండెల్లో ప్రతి ఇంట ఆదివాసి (ఆకుపచ్చ) జెండా ఎగరాలని, అలాగే ఈ ఆదివాసీ నవోత్సవాలు జయప్రదం చేయాలని ఆదివాసి సోదర కుటుంబాలకు "ఆదివాసీ సంక్షేమ పరిషత్" (274/16) జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు పిలుపునిచ్చారు . అల్లూరు జిల్లా పరిధిలో ఉన్న 22 మండలాలలో ఆదివాసుల చట్టాలు హక్కులు తీవ్రంగా ఉల్లంగించబడుతున్నాయని అందువలన ఆదివాసులు తమ హక్కులను చట్టాలను కోల్పోతున్నారని అలా కోల్పోవడం వలన ఆదివాసుల యొక్క ఉనికి మనుగడ శాశ్వతంగా కనుమరుగ అయ్యే అవకాశం ఉందని అందువలన ఆదివాసి మేదవులు ఉద్యోగస్తులు విద్యార్థులు కూలీలు రైతులు మహిళలు యువతీ యువకులు స్వచ్ఛందంగా జాతి సేవ కొరకు ముందుకు వచ్చి కులాలకు మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ నవోత్సవాలు విజయ వంతం చేసి ఆదివాసుల ఐక్యత వర్ధిల్లేలా చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర డివిజన్ కోఆర్డినేటర్ వీత ప్రసాద్ గంగవరం మండల అధ్యక్షులు కంగాల అబ్బాయి దొర మండల ఉపాధ్యక్షులు సోడి ఏడుకొండలరావు దొర మండల ప్రధాన కార్యదర్శి కలుముల ప్రసాద్ దొర తీగల చైతన్య తేజ తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమి సహకార సంఘ అధ్యక్షులు బూరాడ చిరంజీవి, డైరెక్టర్లు సంజీవినాయుడు, లక్ష్మణరావులను అభినందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

ఎమ్మెల్యే విజయ్ చంద్రను సన్మానించిన చిరంజీవి, సంజీవినాయుడు, లక్ష్మణరావు, గుచ్చిమి గ్రామస్తులు

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆశీస్సులతో మండలంలోని గుచ్చిమి సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షునిగా బూరాడ చిరంజీవి, డైరెక్టర్లుగా మరిశర్ల సంజీవినాయుడు, బొమ్మినాయిని లక్ష్మణరావులను గురువారంనాడు ప్రకటించడంతో వారిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభినందించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ సముచిత స్థానం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రను సహకార సంఘ అధ్యక్షులు చిరంజీవి డైరెక్టర్లు బొమ్మి నాయిని లక్ష్మణరావు, మరిశర్ల సంజీవి నాయుడులు, గుచ్చిమి గ్రామస్తులు సన్మానం చేసి,మీమేలును ఎప్పటికీ మరిచిపోమని వారంతా తెలిపారు. ముహర్తానికి వారంతా గుచ్చిమి సహకార సంఘం కార్యాలయం ఆవరణలో బాధ్యతలను చేపట్టారు. సహకార సంఘాన్ని బలోపేతంచేస్తామని తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత తమకు ఈబాధ్యతలను అందజేసినందుకు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు, టీడీపీమండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుచ్చిమి, తాన్నసీతారాంపురం, జోగంపేట, మరిపివలస, చిన్నారాయుడిపేట నాయకులు, అభిమానులు,రైతులు పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు గుచ్చిమి సహకార సంఘం సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి శ్రీనివాసరావు, బంకురు చిన్నమునాయుడు, తెంటు పకీరునాయుడు బంకురు శంకరరావు, మరిపి గణపతరావు బూరాడ శంకరరావు, మరిపి సురేష్, మర్రాపు శంకరరావు చల్లారపు స్వామినాయుడు, జి అప్పలనాయుడు, తాన్న కూర్మినాయుడు, గుంపస్వామి, అచ్యుతరావు, తాన్న శ్రీహరినాయుడులతో పాటు మరిపి వలసకు చెందిన కొత్తాడ శంకర్రావు, జక్కు పకీరు నాయుడు,మర్రాపు సత్యనారాయణ, తాన్నసత్యనారాయణ,గుప్తా తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.





విజయవంతంగా ముగిసిన నవోదయ రీజనల్ టేబుల్ టెన్నిస్ క్రీడలు

విశాలాంధ్ర-ఎటపాక : గత మూడురోజులుగా జరిగిన నవోదయ రీజనల్ టేబుల్ టెన్నిస్ పోటీలు గురువారం ముగీసాయి. ఈ క్రీడల్లో కృష్ణా ,ఖమ్మం, కడప, బీదర్ షిమోగా ,తుంకూర్ పతనంతిట్ట, వయనాడ్ , ఎనిమిది క్లస్టర్ లు పాల్గొన్నాయి. క్రీడల్లో విద్యార్థులందరూ చక్కగా తమ క్రీడా విన్యాసాలను ప్రదర్శించారు క్రీడా స్ఫూర్తితో యటపాక నవోదయ విద్యాలయ ఆతిథ్యాన్ని అందరూ కొనియాడారు వసతులు భోజనం చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. ముగింపు రోజు యటపాక డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు , పేరెంట్స్ టీచర్స్ కౌన్సిల్ మెంబర్ జి. వి. శివబాబు , భాస్కర్ , విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులను విద్యాభివృద్ధివైపు పయనింపచేస్తాయనీ మా విద్యార్థులు అన్ని క్రీడల్లో నిష్ణాతులనీ ఇతర క్లస్టర్ లలో జరిగిన చాలా క్రీడలలో అనేకమంది విద్యార్థులు నేషనల్స్ కు సెలక్టయినారని పేర్కొన్నారు. బయాలజీ టీచర్ భాస్కరాచారి మాట్లాడుతూ పి. ఇ. టి జగన్, నిరుపరాణి కోచ్ బాబూరావు విశేష కృషి చేశారని విశదీకరించారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయేతరబృందం పాల్గొన్నారు. శివబాబు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక సమతుల్యత చేకూరుస్తాయనీ ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతాయనీ వ్యాఖ్యానిం చారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ రన్నర్స్ ను ప్రోత్సహించారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ కృష్ణాక్లస్టర్ ఈ కృష్ణా క్లస్టర్ లో క్రీడాకారులు మన యటపాక నవోదయ విద్యార్థులే అధికసంఖ్యలో ఉండడంవలన ఈ ఓవరాల్ ఛాంపియన్ షిప్ మన యటపాక నవోదయ విద్యాలయకే ప్రాధాన్యత లభిస్తుంది. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ పొందిన క్లస్టర్ కు పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్ లు మెడల్స్ బహూకరించారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన క్లస్టర్ లకు కూడా మెమొంటోలు బహూకరించారు. చిత్రకళ ఉపాధ్యాయులు శ్రీ గౌరీశంకర్ గారు రూపొందించిన చిత్రకళ ఖండాలను అతిథులకు బహూకరించారు